GHMC
hmda Growing Global
TS-bPASS
MAKAM GANGADHAR NETHA
President (GHMC)
Telangana Building Planners Association
E-mail ID : sriswamiplanners@gmail.com

SRI SWAMI ASSOCIATES
ARCHITECTS•ENGINEERS•SURVEYORS
We Undertake Building Plans, Lay-Out Plans & Permissons, LRS, BRS, Tax Assesments

వాస్తుకి బిల్డింగ్ ప్లానింగ్, నక్ష చేయబడును
డిజిటల్ లాండ్స్ సర్వే, లే-అవుట్లు,
నక్ష ప్లానింగ్ చేయబడును,
Auto DCR Online Up Loading, Pre DCR Cad Drawing
భవన నిర్మాణం దరఖాస్తు కొరకు సంప్రదించండి.

GHMC, HMDA, DTCP, TS-bpass - Layout`s, Building Permissions

H.No. 11-5-565, Bhagya Laxmi Towers,
Opp: GHMC Circle Office,
Saroornagar, Hyderabad - 500035
Mob : 9393929595

క్రైమ్ THE మిర్రర్®
Voice of Anti Corruption
తెలంగాణ జిల్లాలు
సోమవారం 30-6-2025 పబ్లిషింగ్ సెంటర్ : హైదరాబాద్



ఇల్లిల్లు తిరుగుతూ ఇందిరమ్మ ఇండ్లు ప్రారంభిస్తూ..

# ప్రజల సమస్యలను స్వయంగా తెలుసుకుంటున్న రాజగోపాల్ రెడ్డి

- అర్హులైన నిరుపేదలకు సంక్షేమ పథకాలు అందించడంలో రాజకీయాలు లేవు, పార్టీలు లేవు
- నిత్యం ప్రజల్లో ఉంటూ ప్రజా సమస్యలు పరిష్కరిస్తూ ప్రజల పట్ల నిబద్ధతతో పనిచేసే వాళ్లే సర్పంచిగా ఎంపీటీసీగా పోటీ చేయాలి, వాళ్లనే మీరు ఎన్నుకోవాలంటూ గ్రామస్థులకు సూచన
- కాయ కష్టం చేసుకుంటూ గుడిసెలో జీవిస్తున్న నిరుపేద రాములుకు అభయం. మన ప్రభుత్వం ఇచ్చే ఐదు లక్షలతో పాటు ఇల్లు పూర్తి అవ్వడానికి సాయం చేస్తానని భరోసా
- సోమలింగమ్మ బాధను గడపలో కూర్చుని సావధానంగా విని కొడుకుకు ఫోన్ చేసి బాగా చూసుకోవాలని సూచన
- గట్టుప్పల్ మండలం అంతంపేట గ్రామంలో కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి

4లో

# మా మునుగోడు మాబడికి రంగులు దిద్ది అభివృద్ధి చేయండి ..!

- సంవత్సరాలు గడిచిన మారని రూపురేఖలు
- మన ఊరు మనబడి కింద ఎంపిక అభివృద్ధి శూన్యం
- ఎమ్మెల్యే,కలెక్టర్ పట్టించుకోవాలని కోరుతున్న గ్రామస్థులు
- దాతల సహకారంతో అభివృద్ధి చేయాలి
- రంగులు వేస్తే విద్యార్థులను ఆకర్షిస్తాయి

5లో




# జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ ప్రజా పాలనలో అభివృద్ధి బాటలో మెదక్ జిల్లా

క్షేత్రస్థాయి పర్యటనలో అరుదైన ఘనత సాధించిన కలెక్టర్

వివిధ రంగాల్లో మార్గదర్శకంగా నిలుస్తున్న కలెక్టర్

మెదక్ జిల్లా వ్యాప్తంగా 255 రోజులు క్షేత్రస్థాయి పర్యటనలు చేసిన కలెక్టర్

2లో

మెదక్ జిల్లా అభివృద్ధి సంక్షేమ పథకాలపై జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ ప్రత్యేక కథనం హత్నూర, క్రైమ్ మిర్రర్ ప్రతినిధి జూన్ 29: రాహుల్ రాజ్ మెదక్ జిల్లా కలెక్టర్ ఈ పేరు చెబితే అభివృద్ధి కి మారు పేరు, సమీక్షలు, పర్యటనలు, ఆకస్మిక తనిఖీలు ఈయన ప్రత్యేకతలు. తెలంగాణ ప్రభుత్వ ఆదేశానుసారం గడిచిన ఏడాది కాలంలో ఎంతో అభివృద్ధి చేసి చూపారు. గత పార్లమెంట్ ఎలక్షన్స్ మోడల్ కోడ్ ముగిసిన అనంతరం 01 జూలై 2024 నుండి 29-06-2025 వరకు ఒక సంవత్సరకాలం సుమారుగా 255 రోజులపాటు క్షేత్రస్థాయి పర్యటనలలో నిమగ్నమై ఉన్నారు. ఈ సంవత్సరకాలం రాష్ట్ర ప్రభుత్వ పరిధిలో 280 రోజులు ఉంటే సుమారుగా 90శాతం రోజులు క్షేత్రస్థాయి పర్యటనలు చేసి విప్లవాత్మ కమైన మార్పులు శ్రీకారం చుట్టడం విశేషం. పేద ప్రజలకు విద్య, వైద్యం, సంక్షేమ అభివృద్ధిపై

# ఉన్నత విద్యకు ఆర్థిక భరోసా: ప్రధాని విద్యా లక్ష్మీ పథకం




**పేద, మధ్య తరగతి విద్యార్థుల ఉన్నత విద్యా కలలకు ఆశాదీపం ప్రధాన మంత్రి విద్యాలక్ష్మీ పథకం**

**అనంతపూర్, జూన్ 29(క్రైమ్ మిర్రర్): :** విద్యతోనే దేశ వికాసం అన్న నినాదాన్ని కార్యరూపం దాల్చే దిశగా కేంద్ర ప్రభుత్వం తీసుకున్న అద్భుత నిర్ణయాల్లో ఒకటి ప్రధాన మంత్రి విద్యాలక్ష్మి పథకం ఇది కేవలం ఒక డిజిటల్ పోర్టల్ మాత్రమే కాదు%ౌ% ఆర్థికంగా వెనుకబడిన లక్షల కుటుంబాల విద్యా కలలకు ఊపిరి పోసే ఆశా దీపం విద్యాలక్ష్మి ప్రధాన మంత్రి విద్యాలక్ష్మి పథకంగా మార్పు

2015 ఆగస్ట్ లో కేంద్ర ప్రభుత్వం ప్రారంభించిన విద్యా లక్ష్మి అనే పథకం 2024 నవంబర్ లో ప్రధాన మంత్రి విద్యాలక్ష్మి పథకంగా మార్చారు దీని కోసం పోర్టల్ రూపొందించారు ఈ పోర్టుల్ విద్యార్థులకు ఉన్నత విద్యకోసం

70కి పైగా బ్యాంకుల విద్యా రుణ పథకాల వివరాలు,

వివిధ ప్రభుత్వ, ప్రైవేట్ స్కాలర్‌షిప్‌లసమాచారం, ఆన్‌లైన్‌లోనే రుణ దరఖాస్తు, ట్రాకింగ్ సౌకర్యాలు అందిస్తోంది.

ఈ పోర్టల్ నేషనల్ ఈ-గవర్నెన్స్ డివిజన్ మరియు ఫైనాన్షియల్ సర్వీసెస్ విభాగం ఆధ్వర్యంలో పనిచేస్తోంది.

### పథకం ప్రధాన లక్ష్యాలు:

? విద్యా రుణాల కోసం బ్యాంకుల చుట్టూ తిరిగే అవసరం లేకుండా ు సరళమైన, పారదర్శక, డిజిటల్ వేదిక.

?విద్యార్థులకు సమగ్రమైన సమాచారం.

?రుణ ఎంపికలో స్వేచ్ఛ, సరిపడే వడ్డీ రేట్లు.

? ఆర్థిక స్తితిని బట్టి రీపేమెంట్ ఎంపికలు.

?బ్యాంకుల షరతులు ఒకేచోట, పోటీ వాతావరణంలో ఉత్తమ ఎంపిక అవకాశం.

### వడ్డీ రేట్లు ఎలా ఉంటాయి?

వడ్డీ రేట్లు సాధారణంగా 8% నుంచి 12% మధ్య ఉంటాయి ు ఇది విద్యార్థి ఎంచుకునే బ్యాంకు, కోర్సు, విద్యా సంస్థ, కోర్సు వ్యవధి ఆధారంగా మారవచ్చు.

### ఇవి గుర్తుపెట్టుకోండి:

? ప్రభుత్వ ప్రోత్సాహంతో పలు బ్యాంకులు రుణ భద్రత లేకుండా విద్యా రుణాలు ఇస్తున్నాయి.

? డిమాండ్ ఉన్న విద్యా సంస్థలు, ప్రీమియం కోర్సులకు తక్కువ వడ్డీ రేట్లు ఉండొచ్చు.

?మహిళా విద్యార్థుల కోసం కొన్ని బ్యాంకులు అదనపు రాయితీలు అందిస్తున్నాయి.

### రిపేమెంట్ ఎలా?

విద్యా రుణాన్ని తిరిగి చెల్లించాల్సిన వ్యవధిని పూర్తి కోర్సు ం 6 నెలల గ్రేస్ పీరియడ్ లేదా నౌకరీ ప్రారంభమైన 1 సంవత్సరం తరువాత మొదలు పెట్టవచ్చు.

?రీపేమెంట్ వ్యవధి: 5 నుంచి 15 సంవత్సరాల వరకు ఇవ్వబడుతుంది.

? ప్రతి విద్యార్థికి ఈఎంఐ పద్ధతిలో తిరిగి చెల్లించే వీలుంటుంది.

? అవసరమైతే మళ్లీ మోరటోరియం పీరియడ్ పొడిగించుకునే అవకాశం కూడా ఉంటుంది.ద

? ఇప్పటివరకు 40 లక్షలకుపైగా విద్యార్థులు పోర్టల్‌లో నమోదు చేసుకున్నారు.

?2.7 లక్షల దరఖాస్తులు ఇప్పటికే ప్రాసెస్ అయ్యాయి.

? రోజుకు సగటున 10,000 మంది విద్యార్థులు పోర్టల్‌ను సందర్శిస్తున్నారు.

? 70ం బ్యాంకులు, 38 ప్రభుత్వ విద్యా పథకాలు ఇందులో భాగమయ్యాయి.

### దరఖాస్తు ప్రక్రియ:

? విద్యాలక్ష్మి పోర్టుల్ లో ఖాతా ఓపెన్ చేయాలి.

? విద్యార్థి ప్రొఫైల్ పూర్తి చేయాలి.

?అవసరమైన డాక్యుమెంట్లు (గుర్తింపు కార్డు, అడ్మిషన్ లెటర్, ఫీజు స్ట్రక్చర్) అప్‌లోడ్ చేయాలి.

? ఒక్క దరఖాస్తుతో మల్టిపుల్ బ్యాంకులకే అప్లై చేయవచ్చు.

? దరఖాస్తు స్థితిని ఆన్‌లైన్‌లోనే ట్రాక్ చేయవచ్చు.

విద్యార్థులకు ప్రయోజనాలు ఏమిటి?

?ఇంటి నుండే విద్యా రుణానికి దరఖాస్తు.

? అన్ని బ్యాంకుల షరతులు ఒకేచోట ు తులనాత్మక విశ్లేషణకు వీలుగా.

? స్కాలర్‌షిప్ వివరాలు కూడా పొందుపరచబడ్డాయి.

? రుణ భారాన్ని తగ్గించుకునే మార్గాలు పొందగలగడం.

? పూర్తిగా ఉచిత రిజిస్ట్రేషన్, దరఖాస్తు ప్రక్రియ.

### గ్రామీణ యువతకు అవగాహన అవసరం

ఇంత మంచి పథకం ఉన్నా%ౌ% గ్రామీణ, ఆదివాసీ, మధ్యతరగతి కుటుంబాలకు దీనిపై సరైన సమాచారం లేదు. ఇంటర్ తర్వాత ఉన్నత విద్య కొనసాగించాలనుకునే యువత, పెద్ద మొత్తంలో ఫీజులు చూసి వెనుకడుగు వేస్తున్నారు.

? స్థానిక ప్రభుత్వాలు, ఉపాధ్యాయులు, గ్రామ పంచాయతీలు దీని గురించి ప్రచారం చేయాలి.

? పెద్ద ఎత్తున అవగాహన కార్యక్రమాలు, స్కూల్-కాలేజీలలో సెషన్లు నిర్వహించాలి.

ప్రధానమంత్రి విద్యా లక్ష్మీ పథకం ఇది కేవలం వెబ్‌సైట్ కాదు

%ఆర్థికంగా బలహీనంగా ఉన్న విద్యార్థుల ఉన్నత విద్యకు వెలుగునిచ్చే దీపం.

సమర్థవంతమైన విద్యా వ్యవస్థకు ఇది దిక్సూచి

ఇలాంటి పథకాలను ప్రతి విద్యార్థి సద్వినియోగం చేసుకోని ఉన్నత భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలి విద్యా మాత్రమే నిన్ను ఉన్న స్థితి నుండి ఉన్నత స్థితికి చేర్చే ఆయుధం

జి. అజయ్ కుమార్



## జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ ప్రజా పాలనలో అభివృద్ధి బాటలో మెదక్ జిల్లా

ప్రత్యేక శ్రద్ధ పెడుతూనే.. ప్రభుత్వ పథకాలను పారదర్శకంగా, పకడ్బందిగా సమర్థవంతమైన పాలనను మెదక్ జిల్లా ప్రజలకు అందిస్తున్నారు. ప్రభుత్వ ఆదేశాల ప్రకారం జిల్లా పాలనా బాధ్యతలు స్వీకరించిన వెంటనే, విద్యా, వైద్యం, వ్యవసాయం, విద్యుత్, మహిళా సాధికారత తదితర రంగాలపై ప్రత్యేక శ్రద్ధ వహించారు. అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను పర్యవేక్షించడంతో పాటు అర్హులైన లబ్ధిదారులకు రాష్ట్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేందుకు కృషి చేశారు. రాష్ట్ర ప్రభుత్వ సూచనలు సలహాలు పాటిస్తూ వ్యవసాయరంగం పై ప్రత్యేక దృష్టి సారించిన కలెక్టర్ క్షేత్రస్థాయిలో పంట పొలాలలో రైతులను నేరుగా కలిసి వ్యవసాయ స్థితిగతులను తెలుసుకొని రైతులు ఒకే పంటపై ఆధారపడకూడదని అంతర్ పంటల సాగు ద్వారా ఆర్థిక అభివృద్ధి చెందాలని తెలియజేస్తూ.. రైతుల ఆర్థిక పరిస్థితిని మెరుగుపరిచేందుకు కలెక్టర్ వివిధ మార్గాలను అన్వేషించి తద్వారా చర్యలు తీసుకుంటున్నారు. ప్రభుత్వ పథకాలను సమర్ధవంతంగా ప్లాన్ చేసి అమలు చేయడానికి రైతులతో సంభాషించడం మరియు వారి నుండి ప్రత్యక్ష అభిప్రాయాన్ని తీసుకోవడం మరియు మంచి నాణ్యమైన విత్తనాలు మరియు ఎరువులను నిర్ధారించడం, 2024-25 రబీలో రికార్డు స్థాయిలో 3.2 మెట్రిక్ టన్నుల వరి సేకరణ, గత 4 సంవత్సరాలలో ఇదే అత్యధికంగా ఉన్నాయి. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల ప్రకారం జిల్లా వ్యాప్తంగా ఉన్న ప్రభుత్వ పాఠశాలలు వసతి గృహాల్లో నెలకొన్న సమస్యలను తెలుసుకోవడానికి కలెక్టర్ స్వయంగా రాత్రి బస మరియు ఆకస్మిక తనిఖీలు నిర్వహించి తానే స్వయంగా ప్రతి పాఠశాలలో ఉన్న సమస్యలను గుర్తించి వాటిని పరిష్కారానికి కావలసిన ప్రణాళికలను రూపొందించారు. జిల్లావ్యాప్తంగా ఉన్న అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులు ప్రశాంతమైన వాతావరణంలో విద్యను అభ్యసించేందుకు కావలసిన అన్ని మౌలిక సదుపాయాలు కల్పించారు. విద్యార్థులకు నాణ్యమైన గుణాత్మక విద్య అందించడానికి ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్ ప్రవేశపెట్టి విద్యా నైపుణ్యాలు పెంచే దిశగా కృషి చేశారు. అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీల ఆధ్వర్యంలో 562 పాఠశాలల్లో మౌలిక వసతులు కల్పిస్తూ నాణ్యమైన గుణాత్మక విద్యను అందించడానికి గణితం, విజ్ఞాన శాస్త్రంలో సాధించడంలో భాగంగా గ్రౌండ్ బేస్ లెర్నింగ్ విధానాన్ని జిల్లాలో అమలు చేయడం జరిగింది. విద్యార్థులకు ప్రత్యేక తరగతులు నిర్వహించడం ఫలితంగా పదవ తరగతిలో 97 శాతం ఉత్తమ ఫలితాలు ప్రభుత్వ సలహాలు సూచనలు పాటిస్తూ వైద్య ఆరోగ్య శాఖను మరింత పట్టిష్టం చేస్తూ ప్రజలకు సమగ్ర వైద్యం అందించేందుకు జిల్లా కలెక్టర్ తీవ్రంగా కృషి చేస్తున్నారు.

# కవితకు ఎస్సీ రిజర్వేషన్పై మెమోరండం అందజేసిన రజక నాయకులు

**ఎస్సీ పై మండలిలో మాట్లాడిన కవితకు ధన్యవాదాలు**

**హైదరాబాద్, జూన్ 29(క్రైమ్ మిర్రర్):**దేశంలో ఒకే కులవృత్తి చేస్తున్న ఏకైక కులం రజక కులస్తులు మాత్రమే కాని భిన్న రిజర్వేషన్లు ఉండటం వల్ల అసమానతలు తలెత్తుతున్నాయని తెలంగాణ రజక సంఘాల సమితి రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ పెద్దాపురం కుమారస్వామి అన్నారు. బంజారాహిల్స్ లోని తన నివాసంలో ఎమ్మెల్సీ కవిత ని మర్యాద పూర్వకంగా కలిసిన రజక సంఘాల నాయకులు. తదనంతరం ఓయూ జేఏసీ డాక్టర్ ఎల్చాల దత్తాత్రేయ, ఆంధ్రప్రదేశ్ తెలంగాణ రజక విద్యా సేవా సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు దేవలూటి శంకర్,రాష్ట్ర అధ్యక్షులు గోపి రజక మాట్లాడుతూ గతంలో రజక కులస్తుల తరపున మండలిలో మాట్లాడిన ఎమ్మెల్సీ కవిత కి ధన్యవాదాలు తెలుపుతూ రానున్న రోజుల్లో రజకుల సంక్షేమ పథకాలతో పాటు ఎస్సీ జాబితాలో చేర్చే అంశాన్ని మండలిలో లేవనెత్తి మాకు న్యాయం చేయాలని కోరారు. ఎమ్మెల్సీ కవిత స్పందిస్తూ 18 రాష్ట్రాలలో ఎస్సీలుగా ఉన్నప్పుడు



మిగతా 11 రాష్ట్రాలను ఎస్సీ జాబితాలో చేర్చడానికి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు వచ్చిన సమస్య ఏమిటో తెలియజేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు సాంబరాజు కుమార్, మేడ్చల్ జిల్లా అధ్యక్షులు శాగంటి వెంకటేష్, కల్లకుంట బ్రహ్మయ్య పాల్గొన్నారు.

# గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలను పరిష్కరించాలి

**గుండాల క్రైమ్ మిర్రర్: యాదాద్రి భువనగిరి జిల్లా :** గుండాల మండలానికి చెందిన గ్రామపంచాయతీ కార్మిక సంఘం మండల అధ్యక్షులు ఇటుకల పరశురాములు ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు శాసనసభ్యులు బీర్ల ఐలయ్యను యాదగిరిగుట్టలోని వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి శాలువులతో సత్కరించి వినతి పత్రం అందజేశారు అనంతరం గ్రామపంచాయతీ కార్మిక సంఘం అధ్యక్షులు ఇటుకల పరశు రాములు మాట్లాడుతూ మండల కేంద్రంలో గ్రామపంచాయతీ కార్మిక సంఘం నూతన భవన నిర్మాణం కోసం రెండు గుంటల భూమి భవన నిర్మాణం కోసం నిధులు కేటాయించాలంటూ గ్రీన్ ఛానల్ ద్వారా ప్రతినెల 1వ తారీకున గ్రామపంచాయతీలో పనిచేస్తున్న కార్మికుల ఖాతాలో జీతాలు జమ చేయాలన్నారు జీవో 51 ని రద్దు చేసి జీవో 60 ప్రకారం కనీస వేతనం 25,500 అందించాలన్నారు గ్రామపంచాయతీ కార్మికులు నిరుపేద కుటుంబానికి చెందిన వారైనప్పటికీ ప్రభుత్వ సేవకుల సాకుతో



సంక్షేమ పథకాలు సరిగ్గా అందించడం లేదు అని ఆవేదన వ్యక్తం చేశారు పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని అందజేశారు ఈకార్యక్రమంలో సూదగాని రామచంద్రయ్య మారోజు నరసింహ చారి అన్నెపర్తి గిరిబాబు పందుల ఇందిర ఎలికట్టి మల్లయ్య తదితర కార్మిక సంఘం నాయకులు పాల్గొన్నారు.

# నియోజకవర్గంలో తాగునీటి ఎద్దడి నివారణకు కృషి చేస్తా

**గిరిజన తండాల్లో తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం**

**ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి**

**క్రైమ్ మిర్రర్, కల్వకుర్తి(ఆమనగల్లు)ద:** నియోజకవర్గంలోని ప్రతి గిరిజన తండాకు సురక్షితమైన త్రాగు నీటిని అందించడమే లక్ష్యంగా ఐక్యత ఫౌండేషన్ సేవలు కొనసాగుతాయని ఐక్యత ఫౌండేషన్ చైర్మన్, టాస్క్ సి ఓ ఓ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి అన్నారు. ఆమనగల్ మున్సిపాలిటీ ఎర్రబిక్య తండాలో ఐక్యత ఫౌండేషన్ సహకారంతో రూ. 1.50లక్షలతో ఏర్పాటు చేసిన నీటిశుద్ధి కేంద్రాన్ని ఆదివారం ఆయన ప్రారంభించారు. ఆమనగల్ మున్సిపాలిటీ పరిధిలోని 3వ వార్డు ఎర్రబిక్య తండాలో పర్యటించిన సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి హనుమాన్ దేవాలయంలో ప్రత్యేక పూజ కార్యక్రమం నిర్వహించి, గత పర్యటనలో ఇచ్చిన హామీ మేరకు ఎర్రబిక్య తండాలో ఐక్యత ఫౌండేషన్ సహకారంతో ఏర్పాటుచేసిన నీటిశుద్ధి కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి గారు మాట్లాడుతూ.. ఐక్యత ఫౌండేషన్ ద్వారా నియోజకవర్గంలో ప్రతి తండా, గ్రామాలలోని ప్రజలకు సురక్షిత మంచి నీటిని అందించి, పూర్తి ఆరోగ్యవంతమైన తండాలు, గ్రామాలతో కల్వకుర్తి నియోజకవర్గం అభివృద్ధికి తనవంతు తోడ్పాటును అందించడమే లక్ష్యంగా ఐక్యత ఫౌండేషన్ సేవలు ముందుకు సాగుతున్నాయని, నియోజకవర్గంలో ఆపదలో ఉన్న ప్రతినిరుపేద కుటుంబానికి తోడుగా ఉండేందుకు తనవంతు ప్రయత్నం చేస్తున్నానని అన్నారు. తాండవాసులు మాట్లాడుతూ.. చాలా రోజులుగా త్రాగునీటి సమస్యతో ఇబ్బంది పడుతూ అనారోగ్యం పాలవుతున్నామని సుంకిరెడ్డి దృష్టికి తీసుకుపోయిన వెంటనే స్పందించి మినరల్ వాటర్ ప్లాంట్ ఏర్పాటు చేసి తమ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపిన సుంకిరెడ్డి కి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ మండల అధ్యక్షులు మండ్లి రాములు, సీనియర్ నాయకులు మాలేపల్లి బొబ్బిలి, రాజశేఖర్, కృష్ణ, బిచ్య, మోత్య, సక్రు, హనుమంతు, నంగ్రియ, గంగ్య, హర్య, రాములు, శ్రీను, పండు, రమేష్, భాస్కర్, సికిందర్, శివ, లాలు, శ్రీను, కుమార్, చిన్న, భాస్కర్, వినోద్ తదితరులు పాల్గొన్నారు.





## పాల సంఘం చైర్మన్ గా మాలిగ సిద్ధులు

**గుండాల క్రైమ్ మిర్రర్: యాదాద్రి భువనగిరి జిల్లా:** గుండాల మండలం సుద్దాల గ్రామ పాల సంఘం చైర్మన్ గా మాలిగ సిద్ధులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. డైరెక్టర్లుగా బత్తిని లక్ష్మి నర్సమ్మ ఎన్నుకున్నారు ఈ సందర్భంగా చైర్మన్ మాలిగ సిద్ధులు మాట్లాడుతూ పాల సంఘం అభివృద్ధికి తన వంతుగా కృషి చేస్తానని అన్నారు ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీ వైస్ చైర్మన్ గడ్డమీద పండరి కొండపల్లి మొగలాల్ బత్తిని ఐలయ్య మీరలా కుమార్ మహెూదయ యాదయ్య మల్లయ్య రమేష్ మాధవరెడ్డి మల్లేష్ దయాకర్ రెడ్డి పుల్లారెడ్డి సురేష్ శంకరయ్య దయాకర్ తదితరులు పాల్గొన్నారు.

## ఆలయ నిర్మాణానికి సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి విరాళం

**క్రైమ్ మిర్రర్ కల్వకుర్తి(కడ్తాల్):**కల్వకుర్తి నియోజకవర్గ పరిధిలోని కడ్తాల్ మండలం కానుగుబావి తండాలో నూతనంగా నిర్మాణంలో ఉన్న తుల్జాభవాని అమ్మవారి దేవాలయ అభివృద్ధికి ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ టాస్క్ సి ఓ ఓ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి ఆదివారం ఆలయ కమిటీ సభ్యులకు రూ. లక్ష విరాళం అందజేశారు. ఈ సందర్భంగా సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి మాట్లాడుతూ.. దైవ చింతనతోనే మానసిక ప్రశాంతత కలుగుతుందని ఆయన అన్నారు. దేవాలయాల అభివృద్ధికి ఐక్యత ఫౌండేషన్ సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని చెప్పారు. ప్రజలందరిపై తుల్జాభవాని మాతా ఆశీస్సులు ఉండాలని, అమ్మవారి ఆశీస్సులతో ప్రజలందరు పాడి పంటలతో, సుఖసంతోషాలతో ఉండాలని కోరుకుంటున్నానని తెలిపారు.నూతన దేవాలయ నిర్మాణానికి అడిగిన వెంటనే తన వంతు సహాయం అందజేసిన సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి కి ఆలయ కమిటీ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి బిక్య నాయక్, ఉప సర్పంచ్ నేనావత్ పాండు నాయక్, కేతావత్ బిచ్యా నాయక్, ఎన్.నర్సింగ్, ఎన్. దేవుల ఫౌండేషన్ సభ్యులు తల్లోజు రఘు తదితరులు పాల్గొన్నారు.



# ఇల్లిల్లు తిరుగుతూ ఇందిరమ్మ ఇండ్లు ప్రారంభిస్తూ.. ప్రజల సమస్యలను స్వయంగా తెలుసుకుంటున్న రాజగోపాల్ రెడ్డి



**గట్టుప్పల్, జూన్ 29(క్రైమ్ మిర్రర్):** గ్రామాల్లో ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను స్వయంగా తెలుసుకోవడానికి ఉదయాన్నే గ్రామాలలో పర్యటిస్తున్నారు మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి . మునుగోడు నియోజకవర్గం లోని నూతనంగా ఏర్పడ్డ గట్టుప్పల్ మండల పరిధిలోని అంతంపేట గ్రామంలో అన్ని వీధులు కలియతిరిగారు.. ఇప్పటికే మంజూరైన ఇందిరమ్మ ఇండ్లను కొబ్బరికాయలు కొట్టి ప్రారంభించారు.. మొదటి జాబితాలో ఇందిరమ్మ ఇల్లులు రాని అర్హులైన నిరుపేదలకు రెండవ జాబితాలో ఇల్లు ఇప్పించే బాధ్యత నాది అని హామీ ఇచ్చారు.. కాయ కష్టం చేసుకుంటూ గుడిసెలో జీవిస్తున్న రాములు ఇంటికి వెళ్లి పరిశీలించారు.. రాములు కు ఇల్లు కట్టిస్తానని మాటిచ్చారు.. ప్రభుత్వం తరపున ఇచ్చే ఐదు లక్షలతో పాటు ఇల్లు పూర్తి అవ్వడానికి మిగిలిన ఆర్థిక సాయం చేసి ఇంటిని నిలబెడతానని అన్నారు... వీధుల గుండా తిరుగుతున్న సందర్భంలో కరెంటు లూజు లైన్స్, గృహాల మీదుగా వెళ్తున్న 11 కేవి కరెంటు లైన్ లను వెంటనే తొలగించాలని విద్యుత్ ఏఈ ని ఆదేశించారు...అంతంపేట నుండి దేవు లతండా, రాజ్యతండా కు కొత్తగా నిర్మిస్తున్న రోడ్డును పరిశీలించారు. అంతంపేట నుండి నామాపురం గ్రామానికి వెళ్లే రోడ్డును పరిశీలించారు..అర్హులైన నిరుపేదలకు సంక్షేమ పథకాలు అందించే విషయంలో రాజకీయాలకు పార్టీలకు తావు లేదన్నారు. జనంలో ఏ సమస్య ఉన్న పరిష్కరించే బాధ్యత ప్రజాప్రతినిధులకు ఉంటుందని, నిత్యం ప్రజల్లో ఉంటూ ప్రజా సమస్యలు పరిష్కరిస్తూ ప్రజల పట్ల నిబద్ధతతో పనిచేసే వాళ్లే సర్పంచులుగా ఎంపీటీసీలుగా పోటీ చేయాలని, ప్రజలు కూడా అటువంటి వాళ్ళని గెలిపించుకోవాలని సూచించారు. కొడుకుల బాగు కోసం తనకున్న ఎకరం పొలాన్ని అమ్మి ఇచ్చి ఏమీ లేకుండా ఉన్న స్థితిలో తన కొడుకులు చూసుకుంటలేరన్న సోమలింగమ్మ ఆవేదన ను గడపలో కూర్చుని సావధానంగా విన్నారు రాజ్ గోపాల్ రెడ్డి .. వెంటనే కొడుకుకు ఫోన్ చేసి మీ అమ్మని బాగా చూసుకోవాలన్నారు..ఈ కార్యక్రమంలో గట్టుపల్ మండల అధికారులు, గట్టుప్పల్ మండలం ముఖ్య నాయకులు, అంతంపేట గ్రామ ముఖ్య నాయకులు ప్రజలు పాల్గొన్నారు...



## ఇది పేదల ప్రభుత్వం బీ కుంభం శ్రీనివాస్ రెడ్డి

- నిరుపేద కుటుంబానికి ఆర్థిక సాయం అందజేత
- డిసిసిబి చైర్మన్ కుంభం శ్రీనివాస్ రెడ్డి

**మునుగోడు క్రైమ్ మిర్రర్ :** ప్రతి కుటుంబానికి అండగా కాంగ్రెస్ ప్రభుత్వం అండగా ఉంటుంది అని డిసిసిబి చైర్మన్ కుంభం శ్రీనివాస్ రెడ్డి అన్నారు...మునుగోడు మండల పరిధిలోని కల్వకుంట్ల గ్రామానికి చెందిన రావుల వెంకటమ్మ కు ఉండడానికి నివాసం లేకపోవడంతో డిసిసిబి చైర్మన్ కుంభం శ్రీనివాస్ రెడ్డి ఇందిరమ్మ ఇళ్లు కల్పించి ఇంటి నిర్మాణానికి 40 వేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. కుటుంబసభ్యులు కృతజ్ఞతలు తెలిపారు..గ్రామ పంచాయతీ కార్యదర్శి మమత,మాజీ సర్పంచ్ పగిల్ల బిక్షం,కుంభం యాదగిరిరెడ్డి,బొందు రవి,బిక్షం,మేక మధుసూదన్ రెడ్డి,బిక్షం రెడ్డి, సతీష్ రెడ్డి, అబ్బనబోయిన యాదయ్య,, స్వామి,శ్రీను, నరసింహ, వెంకటేశం, భీమయ్య, ముత్తయ్య పాల్గొన్నారు.

## మన్ కీ బాత్ ను వీక్షించిన బిజెపి నేతలు

- అంతర్జాతీయ వ్యాపారులుగా గిరిజన మహిళలు

**బాలాపూర్ (క్రైమ్ మిర్రర్):** మహేశ్వరం నియోజకవర్గ బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ లోని బిజెపి నియోజకవర్గ కార్యాలయంలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ మన్ కి బాత్ కార్యక్రమాన్ని బిజెపి ఓబీసీ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు ఆనంద్ గౌడ్, బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, మహేశ్వరం నియోజకవర్గ ఇన్చార్జ్ అందెల శ్రీరాములు తో కలిసి వీక్షించడం జరిగింది. ఈ సందర్భంగా మోదీ అంతర్జాతీయ యోగా దినోత్సవ విశేషాలను దేశ ప్రజలతో పంచుకున్నారు. ప్రపంచ దేశాల్లో యోగా ప్రదర్శనలు జరిగాయని ఆనందం వ్యక్తం చేశారు. అలాగే తెలంగాణ గిరిజన బిడ్డలు స్వయం సహాయక బృందంగా ఏర్పడి చిరుధాన్యాలతో బిస్కెట్లు చేసి విదేశాలకు ఎగుమతి చేస్తున్నారని వీరి విజయం దేశంలో ఎంతోమందికి స్ఫూర్తిదాయకమని బిజెపి నేతలు కొనియాడారు. ఈ కార్యక్రమంలో కార్పొరేషన్ బిజెపి అధ్యక్షులు రామిడి వీరకర్ణ రెడ్డి, మాజీ కార్పొరేటర్లు గడ్డం లక్ష్మా రెడ్డి, నిమ్మల సునీత శ్రీకాంత్ గౌడ్, దడిగ శంకర్, గూడెపు ఇంద్రసేన, బీజేపీ సీనియర్ నాయకులు ఏనుగు రామ్ రెడ్డి, రాష్ట్ర ఓబిసి మోర్చా నాయకులు లాలా సందీప్, రేసు నరసింహారెడ్డి, శ్రీనివాస్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



## గురుకుల పాఠశాల ఆకస్మికంగా సందర్శించిన ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి

**మునుగోడు క్రైమ్ మిర్రర్ :** మునుగోడు మండల కేంద్రంలోని బాలికల గురుకుల పాఠశాలను ఎంఎల్ఏ కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ఆకస్మికంగా సందర్శించారు.. ఈ సందర్భంగా విద్యార్థినులు పాఠశాలలో నెలకొన్న సమస్యలను ఎంఎల్ఏ దృష్టికి తీసుకువచ్చారు. పేరెంట్స్ పలు సమస్యలను తెలిపారు... విద్యార్థులకు ఎలాంటి సమస్యలు లేకుండా చూడాలని అధికారులను ఆదేశించారు..



## బోనం ఎత్తిన ఎమ్మెల్యే డా.మేడిపల్లి సత్యం



**రామడుగు, జూన్ 29(క్రైమ్ మిర్రర్):** చొప్పదండి నియోజకవర్గం రామడుగు మండలం కొరుటపల్లి గ్రామంలో పోచమ్మ తల్లి బోనాలకు హాజరై అమ్మవారి గుడిలో దర్శనం చేసుకొని అనంతరం రామడుగు గ్రామంలో పెద్దమ్మ తల్లి బోనాల పండుగ కు హాజరై బోనం ఎత్తుకోని అమ్మవారి గుడికి వెళ్ళి దర్శనం చేసుకున ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం.రామడుగు మండల ప్రజలపై అమ్మవారి అశిస్సులు ఉండాలని కోరటం జరిగింది. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ బొమ్మరవేణి తిరుమల తిరుపతి, కాంగ్రెస్ పార్టీ రామడుగు మండలం అధ్యక్షులు జవ్వాజి హరిష్, దేశరాజుపల్లి సర్పంచ్ కోల రమేష్, మాజి ఎంపిటీసి నరేందర్ రెడ్డి, జిల్లా ప్రదాన కార్యదర్శి పంజాల శ్రీను, స్వామి, లక్ష్మణ్, మనీష్ , అజయ్, మదు, బిట్టు, రాజన్ కుమార్, ఆసిఫ్, కర్ణ శ్రీను, రామడుగు మండలం కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా కోఆర్డినేటర్ జవ్వాజి అజయ్ నాయకులు, ప్రజాప్రతినిధులు అభిమానులు,కుల సంఘ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# పార్టీలకతీతంగా అభివృద్ధిలో భాగస్వాములు కావాలి : ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి



**బాలాపూర్ (క్రైమ్ మిర్రర్):** మహేశ్వరం నియోజకవర్గంలోని బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ 31వ డివిజన్ గ్రీన్ రిచ్ కాలనీలో పర్యటించిన మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి. ఈ సందర్భంగా కాలనీలో జరుగుతున్న అభివృద్ధి పనులను పరిశీలించి పనులు తక్షణమే పూర్తి చేసి కాలనీవాసులకు అందుబాటులోకి తేవాలని కాంట్రాక్టర్లకు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఒక కాలనీ ప్రగతిశీలంగా ఎదగాలంటే తగిన ప్రణాళిక అవసరం అదే తరహాలో రాష్ట్ర అభివృద్ధికీ వ్యూహాత్మక విధానాలు కీలకమని కానీ ప్రస్తుత ప్రభుత్వానికి ప్లానింగ్ అనేది లేదని, ఇష్టం వచ్చినట్లు పరిపాలన సాగుతోందని, ఇందిరమ్మ ఇల్లు పథకం కాంగ్రెస్ కండువా కప్పుకున్న వారికే వర్తిస్తోందని అధికారులు అధికారికంగా పని చేయకుండా రాజకీయ నేతల మాట వింటేనే ఉండాల్సిన పరిస్థితి వచ్చిందని, అధికారులను వేరేచేస్తున్న తీరును ఎలా సమర్థించగలమంటూ సీఎం రేవంత్ రెడ్డిని ప్రశ్నించారు. అనంతరం ఎమ్మెల్యేని కాలనీవాసులు ఘనంగా సన్మానించిన కార్యక్రమంలో మీ నాయకత్వం వల్లే మా కాలనీలో అభివృద్ధి పనులు సాధ్యమయ్యావని కాలనీవాసులు అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ సుర్ణగంటి అర్జున్, పెద్దబావి ఆనంద్ రెడ్డి, లిక్కి కృష్ణారెడ్డి, బోయపల్లి శేఖర్ రెడ్డి, పెద్దబావి శ్రీనివాస్ రెడ్డి, శ్రీనివాస్ రాజ్, కాలనీ అసోసియేషన్ అధ్యక్షులు, మహిళా నాయకురాలు తదితరులు పాల్గొన్నారు.

---

**(బాలాపూర్ క్రైమ్ మిర్రర్):** బడంగ్ పేట్ మున్సిపల్ కార్పోరేషన్ లోని అల్మాస్ గూడ 4వ డివిజన్ శేషాద్రి నగర్ కాలనీలో పర్యటించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు, మాజీ వైస్ చైర్మన్ చిగిరింత నరసింహారెడ్డి. ఈ సందర్భంగా కాలనిలో పర్యటించి కాలని వాసులతో మాట్లాడి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో మహేశ్వరం నియోజక వర్గ యూత్ కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు బోయపల్లి రాఘవేందర్ రెడ్డి కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు



# కుల, మత ఆధిపత్య భావజాలాన్ని అడ్డుకోవాలి

■ ప్రజానాట్యమండలి జిల్లా ఉపాధ్యక్షులు గుండు నరసింహ

**సంస్థాన్ నారాయణపూర%శీ%, జూన్ 29(క్రైమ్ మిర్రర్):** దేశంలో కుల, మత ఆధిపత్య భావజాల వ్యాప్తి జరగకుండా అడ్డుకోవాల్సిన బాధ్యత ప్రజాతంత్ర, లౌకిక వాదులపై ఉందని ప్రజానాట్యమండలి యాదాద్రి భువనగిరి జిల్లా ఉపాధ్యక్షులు గుండు నరసింహ అన్నారు. ఆదివారం నారాయణపురం మండల కేంద్రంలోని అమరవీరుల స్మారక భవనంలో ప్రజానాట్యమండలి 2వ మండల మహాసభ సందర్భంగా జెండాను ఆవిష్కరించి ఆయన మాట్లాడుతూ మతోన్మాద శక్తులు సాంస్కృతిక రంగాన్ని తమ గుప్పెట్లోకి తీసుకునే ప్రయత్నాలను తీవ్రం చేశాయన్నారు. నూతన ఆర్థిక విధానాల కారణంగా వస్తున్న ప్రజా సమస్యలపై పోరాడే ప్రజాకళలను వ్యాప్తి చెందకుండా అడ్డుకునే ప్రయత్నం జరుగుతున్నదన్నారు. దానిలో భాగంగానే అభ్యుదయ సాహిత్యానికి, కళాకారులకు నిలయంగా ఉన్న కళా సంస్థలను నిర్వీర్యం చేసేందుకు కుట్రకు బీజేపీ పూనుకున్నదని విమర్శించారు. ఇలాంటి పరిస్థితుల్లో ప్రజానాట్యమండలి కర్తవ్యం మరింత పెరిగిందనీ, మహా సభ కర్తవ్యాన్ని ముందుకు తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు. సాంస్కృతిక ఉద్యమాన్ని బలోపేతం చేసేందుకు, ప్రజాకళారూపాలను రూపొందించి ప్రజల్లోకి తీసుకువెళ్లాడానికి కృషి మరింత జరగాలని ఆకాంక్షించారు. కళాకారుల్లో నైపుణ్యాలు పెంపొందించేందుకు



శిక్షణా తరగతులు ఏర్పాటు చేయాలని సూచించారు సమకాలీన రాజకీయ అంశాలపై నూతన రచనలు తీసుకువచ్చి విశాల, ప్రత్యామ్నాయ సాంస్కృతిక ఉద్యమానికి అడుగులు పడాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మండల గౌరవ అధ్యక్షులు గుంటోజి సుదర్శన్ చారి, మండల అధ్యక్షులు బోయిని మల్లేష్, సీనియర్ నాయకులు గాజుల అంజయ్య, లాలయ్య, గాలయ్య, తదితరులు పాల్గొన్నారు

---

# మా మునుగోడు మాబడికి రంగులు దిద్ది అబివృద్ధి చేయండి ..!



**మునుగోడు క్రైమ్ మిర్రర్ ప్రతినిధి :** సంవత్సరాలు గడుస్తున్నాయి బిల్లింగ్ పాతబడుతుంది,రంగులు లేక హంగులు మారడం లేదని మా మునుగోడు మా బడికి రంగులు దిద్దండి అని నల్లగొండ జిల్లా మునుగోడు మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ పాఠశాల విద్యార్థులు స్థానిక ఎమ్మెల్యేను జిల్లా కలెక్టర్ ను కోరుతున్నారు.. పాఠశాల మన ఊరు మనబడి కింద ఎంపిక రావడంతో పాఠశాల రూపురేఖలు మారుతాయని విద్యార్థులు గ్రామస్తులు పాఠశాల ఉపాధ్యాయులు ఎదురుచూశారు ,కానీ ఎంపికైన నాటి నుండి ఈ విద్యా సంవత్సరం ప్రారంభం వరకు ఒక్క శాతం కూడా అభివృద్ధి జరిగింది లేదు... మన ఊరు మనబడి కింద రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రభుత్వ పాఠశాలల ఆధునికీకరణ పనులు ఉమ్మడి నల్లగొండ జిల్లాలో వేగంగా కొనసాగాయి కానీ మునుగోడు పాఠశాలకు మాత్రం ఒక్క శాతం మేరకు అభివృద్ధి కాకపోవడం దురదృష్టకరం అని చెప్పొచ్చు.. పాఠశాలకు కొత్త రంగులు వేసి సౌకర్యాలు కల్పించడం ద్వారా రూపురేఖలు మారి ఆకర్షణీయంగా మారడం జరుగుతుంది. విద్యార్థులను ఆకర్షించడంలో సహాయపడతాయి రంగులు వేయడం ద్వారా ఆకర్షణీయమైన వాతావరణం సృష్టిస్తాయి.పాఠశాలకు మంచి పేరు తెచ్చుకోవడం జరుగుతుంది..పాఠశాలకు ఉన్నత అధికారులు ఎమ్మెల్యే పర్యవేక్షించిన సమయంలో విద్యార్థులకు హామీ ఇచ్చినట్లు సమాచారం.. స్థానిక ఎమ్మెల్యే నల్లగొండ జిల్లా కలెక్టర్ జిల్లా పరిషత్ పాఠశాలను సందర్శించి మునుగోడు పాఠశాల పై దృష్టి పెట్టి వెంటనే నిధులు మంజూరు చేసి పాఠశాల భవనంకు రంగులు వేయించి ఆకర్షణీయంగా మార్చండి అని విద్యార్థులు పాఠశాల ఉపాధ్యాయులు గ్రామస్తులు కోరుతున్నారు..

**రంగులు వేస్తే ఆకర్షణగా ఉంటుది....10 వ తరగతి విద్యార్థి నందీశ్వర్**

మా పాఠశాల మన ఊరు మనబడి కింద ఎంపిక అయ్యింది..కానీ ఇంతవరకు అభివృద్ధికి నోచుకోలేదు..ప్రతి ఒక్కరు ముందుకు వచ్చి పాఠశాలకు రంగులు వేయించి ,అభివృద్ధి చేయాలని కోరుతున్నాం..

**అభ్యసన అనుభవాన్ని మెరుగుపరచవచ్చు :తల్లమళ్ళ మల్లేశం...విద్యాధికారి**

పాఠశాలకు రంగులు వేయడం సౌకర్యాలు కల్పించడం ద్వారా విద్యార్థులు అభ్యసన అనుభవాన్ని మెరుగుపరచడానికి ముఖ్యంగా తోడ్పడుతుందన్నారు. విద్యార్థులకు సంఖ్యకు అనుగుణంగా ఏర్పాట్లు చేసేలా ప్రభుత్వానికి నివేదిక అందజేస్తామన్నారు..

# పొన్నం వ్యాఖ్యలు అర్ధరహితం..

- బిఆరెస్,కాంగ్రెస్ రెండు కవలలు
- బిజెపి జిల్లా అధికార ప్రతినిధి మర్రిపెల్లి సత్యమ్.



**పెగడపెల్లి జూన్ 29 ( క్రైమ్ మిర్రర్ ) :**బీజేపీ బిఅరెస్ పార్టీలు గల్లీలో కుస్తీ డిల్లీలో దోస్తీ అని మంత్రి పొన్నం చేసిన వ్యాఖ్యలు అర్థరహితమని బిఆరెస్, కాంగ్రెస్ పార్టీలు ఒకే భావసారుప్యత కలిగిన కవలలు అని బిజెపి జిల్లా అధికార ప్రతినిధి మర్రిపెల్లి సత్యమ్ విమర్శించారు.కాంగ్రెస్ బిఆరెస్ మద్యే మొదటి నుండి చీకటి ఒప్పందం కుదిరిందని అందుకే 2004లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ బిఆరెస్ పార్టీలు రెండు పొత్తు పెట్టుకొని రాష్ట్రములో కేంద్రంలో అధికారాన్ని పంచుకొని తెలంగాణా ప్రజలను నిండా ముంచిన విషయం గుర్తు చేశారు. తర్వాత మల్లి 2009లో తెలంగాణాలో అన్ని పార్టీలతో బిజెపి మినహా మహాకూటమి పేరుతో పొత్తుపెట్టుకొని ఎన్నికల్లో కాంగ్రెస్ బిఆరెస్ పోటీ చేసింది నిజం కాదా అని ప్రశ్నించారు. 2009లో డిసెంబర్ 9నాడు సోనియా గాంధీ జన్మదినం సందర్బంగా తెలంగాణా ఏర్పాటును ప్రకటించి ఆంధ్ర పెత్తందార్ల ఒత్తిడికి తలొగ్గి ఏర్పాటు ప్రక్రియని నిలిపివేయడం వల్లనే తెలంగాణా 1200మంది ఆత్మహత్యలు చేసుకున్నారని అమరుల తల్లిదండ్రుల ఉసురు కాంగ్రెస్ బిఆరెస్ పార్టీలకు తగులుతుందని అన్నారు.తెలంగాణా అమరుల త్యాగాల సమాదుల మీద భోగాలు అనే సౌదాలను కాంగ్రెస్, బిఆరెస్ పార్టీలు నిర్మించుకున్నాయని ఆతల్లిదండ్రుల ఉసురు తగులుతుందని అన్నారు.తెలంగాణా బిల్లు పార్లమెంట్ లో ప్రవేశపెట్టాలని ఒత్తిడి చేసి అన్ని పార్టీల మద్దతు కూడగట్టి తెలంగాణా ఏర్పాటుకు సహకరించిన బీజేపీని విమర్శించే నైతిక హక్కు కాంగ్రెస్ పార్టీకి లేదన్నారు.రెండు సంవత్సరాల క్రితం జరిగిన రాష్ట్రపతి ఎన్నికల్లో %చీణూ% ప్రతిపాదించిన అభ్యర్థి కి బిఆరెస్ మద్దతు తెలుపలేదని కాంగ్రెస్ ప్రతిపాదించిన అభ్యర్థికి మద్దతు ఇచ్చిన విషయం మంత్రి పొన్నం తెలుసుకోవాలని అన్నారు.తెలంగాణా ఏర్పాటు తర్వాత బిఆరెస్ పార్టీని కాంగ్రెస్ లో విలీనం చేస్తామని బిఆరెస్ నాయకులు ఢిల్లీకి వెల్లి సోనియా గాంధీ కాళ్ళు మొక్కి చీకటి ఒప్పందం కుదుర్చుకుందని అందుకే ఎప్పటికైనా కాంగ్రెస్, బిఆర్ఎస్ ఒక్కటేనని ఆ ఒప్పందం ఇంకా అమలులోనే ఉందని అందుకే బిఆరెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు కాంగ్రెస్ ఎమ్మెల్యేలు బిఆరెస్ లోకి పోయారని ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడ్డాక బిఆరెస్ ఎమ్మెల్యేలు కాంగ్రెస్ పార్టీలోకి మారడం రెండు పార్టీల మధ్యలో ఉన్న సమన్వయం, సహకారాన్ని అందరు గమనిస్తున్నారని అన్నారు. ఓటుకు నోటు కేసులో రేవంత్ రెడ్డికి బిఆరెస్ ప్రభుత్వం సహకరిస్తే ఫోన్ ట్యాపింగ్ కేసులో కాంగ్రెస్ ప్రభుత్వం బిఆరెస్ పార్టీకి సహకరిస్తుందని ఆరోపించారు.బిఅరెస్ లో లుకలుకల తర్వాత కవిత కాంగ్రెస్ లోకి వస్తుందన్న వార్తలు రాగానే కాంగ్రెస్ పార్టీకి ఉలుకు ఎక్కువయి బీజేపీ బిఆరెస్ ఒక్కటేనని ఆరోపిస్తున్నారని అన్నారు.ఇచ్చిన హామీలు అమలు చేయడంలో విఫలం అయిన కాంగ్రెస్ పార్టీ చౌకబారు విమర్శలు చేయడం మానుకోవాలని అన్నారు. అన్ని వ్యవస్థలను గాడిలో పెట్టడానికి పథకాల అమలు ఆలస్యం అవుతుందన్న కాంగ్రెస్ నాయకులు ప్రతినెలా పదివేల కోట్లు ఎందుకు అప్పు చేయాల్సి వస్తుందని ప్రశ్నించారు.ఈసమావేశంలో బీజేపీ మండల అధ్యక్షులు పల్లె మోహన్ రెడ్డి, కడారి జనార్దన్ తదితరులు పాల్గొన్నారు.

# క్రీడాభివృద్ధికి కృషి చేస్తున్న ప్రభుత్వం: ఎమ్మెల్యే వేముల వీరేశం



**చిట్యాల క్రైమ్ మిర్రర్:** గ్రామీణ ప్రాంతాలలో ని విద్యార్థులు, యువత క్రీడలలో రాణించేందుకు గాను అవసరమైన మౌలిక వసతులను కల్పించి క్రీడాభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందని నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం పేర్కొన్నారు. ఈ నెల 25వ తేది నుండి 27వ తేదీ వరకు గచ్చిబౌలిలోని జీఎంసీ బాలయోగి ఇండోర్ స్టేడియంలో తెలంగాణ రాష్ట్ర తైక్వాండో అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన 08వ ఓపెన్ నేషనల్ తైక్వాండో చాంపియన్ షిప్ క్రీడా పోటీలలో ప్రతిభ కనబర్చిన చిట్యాల పట్టణానికి చెందిన పలువురు క్రీడాకారులను ఆదివారం నకిరేకల్ లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఆయన అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అందుబాటులో ఉన్న అవకాశాలను సద్వినియోగం చేసుకుని క్రీడాపోటిలలో రాణించాలని సూచించారు. ఈ చాంపియన్స్ లో అండర్- 21 బాలుర సబ్ జూనియర్ విభాగంలో చికిలంమెట్ల సాహిత్ స్వర్ణపతక%శీ% ను, అండర్- 47 విభాగంలో భీమిరెడ్డి జ్ఞాన కౌశిక్ రెడ్డి, అండర్- 52. విభాగంలో ఓర్సు ధావన్, ఆండర్-29 బాలికల క్యాడిట్ విభాగంలో సిరసనవాడ సాయిప్రియ స్వర్ణ పతాకాలను సాధించారు. అండర్-38 బాలికల విభాగంలో కాచం హన్విత, అండర్- 32 బాలికల క్యాడిట్ విభాగంలో బీమిరెడ్డి మహాన్యా రజత పతకాలను సాధించారు. అండర్-22 బాలికల సబ్జూనియర్ విభాగంలో కాంస్యం పతకాన్ని సాధించారు. అండర్-53 విభాగంలో మూడ సాయి శ్రీనివాస్, అండర్-57 విభాగంలో మూడ సాయి గణేష్ రజత పతాకాలను సాధించారు. అండర్-29 విభాగంలో గరిపే విష్ణువర్ధన్, అండర్- 25 విభాగంలో కాచ%శీ% రుత్విక్, అండర్-33 విభాగంలో పోలస ఉత్తంకుమార్, అండర్- 37 విభాగంలో సబ్ జూనియర్ విభాగంలో కాంస్య పతాకాలను సాధించారు. వీరితో పాటు మాస్టర్ పట్టెడ సుధాకర్, కోచ్ పణి%శీ%ద్ర కుమార్ లను ఎమ్మెల్యే అభినందించారు.



## మహా న్యూస్ ఛానల్ కార్యాలయం పై చేసిన దాడిని ఖండిస్తున్నాం.

**కోదాడ, జూన్ 29( క్రైమ్ మిర్రర్):** నిన్న మహా న్యూస్ ఛానల్ కార్యాలయంపై కొంతమంది దుండగులు దాడి చేసిన సంఘటనను ఖండిస్తూ... కోదాడ పట్టణంలో ఉన్న అంబేద్కర్ విగ్రహం ముందు మహా న్యూస్ ఛానల్ కోదాడ స్టింగర్ తోటపల్లి నాగరాజు చేపట్టిన నిరసన కార్యక్రమానికి జర్నలిస్టు సంఘల రాష్ట్ర నాయకులు కారింగుల అంజన్ గౌడ్ మరియు %వీ=ూ% దక్షిణ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు చింత బాబు మాదిగ మరియు ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు పంది తిరుపతయ్య హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహా న్యూస్ ఛానల్ పై దాడి చేయడం ఎంతో విచారకరమని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వానికి ప్రజలకు వారధిగా ఉంటూ నిత్యం ప్రజల పక్షాన నిలబడుతున్న జర్నలిస్టులు. వార్తలను సేకరించి వారి వారి ప్రధాన కార్యాలయాలకు పంపిస్తుంటారు ఈ క్రమంలో వార్తలను ఆపేందుకు కొంతమంది కుట్రలను పన్ని, వార్తలను ఆపేందుకు ప్రధాన కార్యాల పై దాడి చేయడం ఎంతో హేయమైన చర్య అని విమర్శించారు. %ూదీచీ% పిడమర్తి గాంధీ, %ఎమీఎ% పూర్ణ చందర్ రావు, 6%జ% మరికంటి లక్ష్మణ్, %దీ×+ జ% వెంకట్ నారాయణ, %జఎ=% చంద్ర శేఖర్, %ంబజూవతీ జ% శ్రీ హరి, సూర్య %జ% శ్రీను. ప్రింట్ మీడియా విజయ క్రాంతి లావుద్య రమేష్, నినాదం నరేష్, తెలంగాణ పత్రిక సైదులు, నిజం చెపుతాం శివ, మన తెలంగాణ రవి చంద్ర తదితరులు పాల్గొన్నారు.

## కోదాడ పురపాలక సంఘం అభివృద్ధికి ప్రతి ఒక్కరూ భాగస్వామ్యాలు కావాలి

**కోదాడ జూన్ 29 ( క్రైమ్ మిర్రర్ ):** కోదాడ: కోదాడ పురపాలక సంఘం అభివృద్ధికి ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని కోదాడ శాసన సభ్యురాలు నలమాధ పద్మావతి రెడ్డి అన్నారు ఆదివారం పట్టణంలో స్థానిక ఎనిమిదో వార్డ్ ఉత్తమ పద్మావతి నగర్ లో ఆరు లక్షల రూపాయల నిధులతో నిర్మించిన సిసి రోడ్డు ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ కార్యక్రమానికి ఆమె ముఖ్యఅతిథిగా పాల్గొని సిసి రోడ్డు ప్రారంభించి అనంతరం మాట్లాడారు కోదాడ మున్సిపల్ పరిధిలోని అన్ని వార్డుల మౌలిక వసతులు ఏర్పాటు వార్డులలో ఉన్న సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తానని తెలిపారు కోదాడ పురపాలక సంఘం అభివృద్ధిలో గుత్తేదారులు భాగస్వాములై పనులను సకాలంలో పూర్తిచేసి సకాలంలో ప్రజలకు అందుబాటులో తేవాలని ఆమె తెలిపారు గుత్తేదారులు నాణ్యతను పాటించాలని అక్రమాలకు పాల్పడినట్లయితే కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు ఈ కార్యక్రమంలో పిసిసి డెలిగేట్ చింతకుంట్ల లక్ష్మీనారాయణ రెడ్డి గ్రంథాలయ చైర్మన్ వంగవీటి రామారావు, బాల్ రెడ్డి, కోటిరెడ్డి, కోదాడ మాజీ సర్పంచ్ పార సీతయ్య , రామీనేని శ్రీనివాసరావు, తూనం కృష్ణ కాంగ్రెస్ నాయకులు పెద్ద ఎత్తున మహిళలు పాల్గొన్నారు



## ఎల్లకొండ వర్షాలు కురవాలని వరుణ దేవునికి వరదపాయసం...!

### మూసి వాగులో శివలింగానికి అభిషేకం...!



**క్రైమ్ మిర్రర్ వికారాబాద్ జిల్లా ప్రతినిధి:** వర్షాలు పడకపోవడంతో రైతులు పంటల సాగుకు ఇబ్బందులు ఏర్పడుతున్న నేపథ్యంలో వరుణ దేవా కరుణిచంటూ ప్రత్యేక పూజలు చేశారు. ఆదివారం వికారాబాద్ జిల్లా నవాబ్ పేట్ మండలం ఎల్లకొండ గ్రామం పరిసర ప్రాంతం మూసి వాగులో శివలింగానికి గ్రామస్థులు ప్రత్యేక పూజలు చేసి వరదపాయసం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఉదయం ఎల్లకొండ శ్రీ పార్వతి పరమేశ్వరుల ఆలయం పై గ్రామస్తులు పార్వతీ పరమేశ్వరులకు  అభిషేకం చేసి అనంతరం ఊరేగింపుగా గ్రామ పరిసర ప్రాంతం ముసి వాగులో ఉన్న శివలింగం దగ్గర భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించి వరుణ దేవుని అనుగ్రహం వరదపాయసం నైవేద్యాలు సమర్పించి వర్షాలు బాగా కురవాలని గ్రామస్తులు మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం భక్తులకు అన్నదానం నిర్వహించారు. పూజల తర్వాత సాయంత్రం వర్షం కురవడంతో గ్రామస్తులు సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పూజారులు,గ్రామ పెద్దలు, తదితరులు పాల్గొన్నారు..

## పాల ఉత్పత్తిదారుల సంఘం చైర్మన్ గా బత్తుల ప్రవీణ్



**చిట్యాల క్రైమ్ మిర్రర్:** చిట్యాల మండలం తాళ్ల వెల్లంల గ్రామ పాల ఉత్పత్తిదారుల సహకార సంఘం చైర్మన్ గా బత్తుల ప్రవీణ్ ని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా ఆదివారం జరిగిన ఎన్నికల్లో నూతన చైర్మన్ గా ప్రవీణ్, డైరెక్టర్లు గా నకిరేకంటి చిన్న అంజయ్య, జనగాం అంజయ్య లను ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా చైర్మన్ ప్రవీణ్, డైరెక్టర్ లకు పలువురు నాయకులు శుభాకాంక్షలు తెలిపారు.

## పాలసంఘం నూతన కమిటీ ఎన్నిక

### పాలకవర్గాన్ని అభినందించిన మాజీ ఏఎంసీ

**చిట్యాల క్రైమ్ మిర్రర్:** అరెగూడెం పాల ఉత్పత్తిదారుల సహకార సంఘం చైర్మన్ గా నాగులగాని అండమ్మ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా ఆదివారం జరిగిన ఎన్నికల్లో నూతన డైరెక్టర్ లుగా కాంగ్రెస్ పార్టీకి చెందిన కొలను యాదమ్మ, సాపిడి సత్తమ్మ లు ఎన్నికయ్యారు. అనంతరం చైర్మన్ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన చైర్మన్, డైరెక్టర్ లను మాజీ ఏఎంసీ చైర్మన్ కాటం వెంకటేశం శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉపసర్పంచ్ రాసమల్ల జానయ్య, నాయకులు నాగంపల్లి కిషోర్, షాపిడి యాదగిరి తదితరులు పాల్గొన్నారు.



## ప్రతి ఒక్కరు రక్తదానం చేసి ఇంకొక్కరి జీవితంలో వెలుగులు నింపాలి

**పేద ప్రజలందరూ ఉచిత వైద్య శిబిరాల సేవలు సద్వినియోగం చేసుకోవాలి**

**టీపీసీసీ అధికార ప్రతినిధి, శ్రీరంగం ఫౌండేషన్ చైర్మన్ డా. సత్యం శ్రీరంగం**



**కూకట్ పల్లి, జూన్ 29 (క్రైమ్ మిర్రర్) :** కూకట్ పల్లి నియోజకవర్గం, బాలాజీనగర్ డివిజన్ వివేక్ నగర్ లోని శ్రీ చైతన్య స్కూల్ లో సనాతన ఎంటర్ప్రెన్యూర్స్ అసోసియేషన్ ఎస్ ఈ ఏ యూత్ వింగ్ యువ ధ్వని, శ్రీరంగం ఫౌండేషన్ ఆధ్వర్యంలో శ్రీ శ్రీ హోలిస్టిక్ హాస్పిటల్స్, లయన్స్ క్లబ్ హైదరాబాద్ బుధపూర్ణిమ (జిల్లా 320డి), క్లోవ్ డెంటల్ హాస్పిటల్, యువాన్ హెల్త్ లాబ్స్ సంయుక్త సహకారంతో నిర్వహించిన ఉచిత వైద్య శిబిరం, రక్తదాన శిబిరాన్ని టీపీసీసీ అధికార ప్రతినిధి, శ్రీరంగం ఫౌండేషన్ చైర్మన్, సీ జాతీయ అధ్యక్షులు డా. సత్యం శ్రీరంగం ముఖ్య అతిధిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్బంగా సత్యం శ్రీరంగం మాట్లాడుతూ ఉచితంగా వైద్య సేవలు అందించడం చాలా గొప్ప పరిణామం అని అన్నారు.. ఎంతో మంది వ్యాధిని గుర్తించలేక వైద్యానికి దూరమవుతూ అనేక రోగాల బారిన పడుతున్నారని, రోగికి వచ్చిన వ్యాధిని గుర్తించలేక హాస్పిటల్‌కి వెళ్లే స్థోమత లేక దుర్భరమైన జీవితం గడుపుతూ ప్రాణాలను పోగొట్టుకుంటున్నారని విచారం వ్యక్తం చేశారు. ప్రతిఒక్కరు తప్పనిసరిగా ఆరోగ్య పరీక్షలు చేయించుకోవాలి ప్రమాదాలు సంభవించినప్పుడు, ఆపద సమయంలో రక్తం ఎంతో అవసరం అవుతుందని అన్నారు. అందుకు ప్రతిఒక్కరు రక్తదానం చేసేందుకు ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ఈ శిబిరానికి విస్తృత స్పందన లభించిందని, యువతీ యువకులు స్వచ్ఛందంగా రక్తదానం చేసారని అన్నారు. అనంతరం వైద్య శిబిరంలో పాల్గొన్న వైద్య బృందానికి, రక్తదాతలకు సత్కరించి వారికీ ధ్రువ పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ ఈ ఏ  వ్యవస్థాపకులు ముళ్లపూడి అమ్రిత్, మహిళా విభాగం కార్యదర్శి శిరీష పుల్లే, ఏపీ ప్రసన్న, యువజన విభాగంప్రధాన కార్యదర్శి గౌతమ్ వలివేటి, బాలాజీ నగర్ డివిజన్ అధ్యక్షులు కృష్ణ రాజ్ పుత్, యువ ధ్వని కన్వీనర్ పవన్ తివారి, కో కన్వీనర్ శ్రీమతి యామిని కాళీమాత, సమన్వయకర్త శ్రవణ్ కశ్యప్ శ్రీవాస్తవ, ఎం ఎస్ ఎన్ మూర్తి, లక్ష్మి మోహన్, రాఘవ, శ్రీధర్ వట్టికోట, శశి పీసపాటి, పవన్, ఫణికుమార్, చందు కాళీమాత, శశి హరి, పవన్, జేస్వంత్, వరుణ్, బాలసుబ్రమణ్యం,యూత్ వింగ్, సీ సభ్యులు, తదితలులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## సమాజంలో నాలుగో పిల్లర్ మీడియా... మీడియా సంస్థలపై దాడులు జరిగితే సహించేది లేదు

**మహా న్యూస్ ఛానెల్ కార్యాలయంపై దాడి ఘటన ను తీవ్రంగా ఖండించిన ఎన్ ఎస్ యు ఐ నాయకుడు గొల్ల జాన్**



**కూకట్ పల్లి, జూన్ 29 (క్రైమ్ మిర్రర్) :** మహా న్యూస్ ఛానెల్ కార్యాలయంపై దాడి ఘటన ను తెలంగాణ రాష్ట్ర ఎన్ ఎస్ యు ఐ నాయకుడు గొల్ల జాన్ తీవ్రంగా ఖండించారు. ఆదివారం ఓ ప్రకటనలో మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ఇంకా గవర్నమెంటు లో బి ఆర్ ఎస్ ప్రభుత్వం ఉందనే భ్రమలో ఉన్నట్లున్నారని, కెసిఆర్, కేటిఆర్, హరీష్ రావు మిమ్మల్ని మరో సారి హెచ్చరిస్తున్నానని అన్నారు. కాంగ్రెస్ పార్టీ కి ఒక చరిత్ర ఉంది, అనవసరంగా మా పార్టీ కార్యకర్తల ఎన్ ఎస్ యు ఐ నాయకులుకు చేతికి పని చెప్పొద్దని, మేమే తలుచుకుంటే టీ న్యూస్ ఛానల్, నమస్తే తెలంగాణ పేపర్ నడుస్తదా..? సమాజానికి నాలుగో పిల్లర్ మీడియా%౫%అలాంటి మీడియా సంస్థలపై దాడులు కరెక్ట్ కాదని అన్నారు. ఫోన్ ట్యాపింగ్ కేసులో ఎంతో మంది ఫోన్లను ట్యాపింగ్ చేసి, ఇంత దుర్మార్గంగా వ్యక్తిగతంగా విషయాలను తెలుసుకోవడం అనేది దుర్మార్గమని, భార్యాభర్తలు ఏకాంతం ఉన్నప్పుడు ఫోన్ ట్యాపింగ్ చేసి వారి సంసారాలను విడగొట్టారని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కూడా ఈ విషయంలో సీరియస్ ఎంక్వయిరీ చేయించాలి అని కోరుకుంటున్నామని, అనవసరంగా కాంగ్రెస్ పార్టీని, కార్యకర్తలను, రెచ్చగొట్టే విధంగా వ్యాఖ్యలు చేయొద్దని అన్నారు.

## కార్మిక నాయకుడిగా ప్రజలకు పిజిఆర్ చేసిన సేవలు ఎనలేనివి

**కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్**

**కూకట్ పల్లి, జూన్ 29 (క్రైమ్ మిర్రర్) :** సీఎల్పీ నాయకుడు మాజీ మంత్రి పి జనార్దన్ రెడ్డి సేవలను స్మరిస్తూ గచ్చిబౌలి ఫ్లైఓవర్ అవుటర్ ఈ రింగ్ రోడ్ కి పి జె ఆర్ పేరు పెట్టినందుకు ఆదివారం బాలానగర్లోని ఆయన విగ్రహానికి పార్టీ నాయకులు ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమానికి  టిపిసిసి ఉపాధ్యక్షుడు కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. పిజె ఆర్ విగ్రహానికి, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి స్థానిక నాయకులతో కలిసి పాలాభిషేకం నిర్వహించారు. పీజేఆర్  విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా కార్మిక నాయకుడిగా పిజెఆర్ పేద ప్రజలకు అందించిన సేవలను స్మరించుకున్నారు. అన్నా అంటే నేనున్నా అంటూ నిరంతరం నియోజకవర్గ ప్రజలకు అందుబాటులో ఉన్న పీజేఆర్ సదా చిరస్మరణీయుడు అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు, అభిమానులు, మహిళ నాయకురాలు యూత్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.





## గౌట్ వర్కింగ్.పేరుతో అక్రమ మట్టి దందా

■ ప్రభుత్వ ఆదాయానికి గండి

■ అక్రమంగా మరో వైపు మట్టి టిప్పర్లు మళ్లింపు

**పెద్దపల్లి జిల్లాక్రైమ్ మిర్రర్:** పెద్దపల్లి మండలం తుర్కలమద్దికుంట రెవెన్యూ శివారు నుండి ప్రభుత్వం నుండి ఎటువంటి అనుమతి లేకుండా కొంత మంది అక్రమార్కులు గత కొన్ని రోజులుగా అక్రమంగా మట్టి దందా నిర్వహిస్తున్నారు. స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారుల అండదండలతోనే ఈ అక్రమ మట్టి దందా నిర్వహిస్తున్నారన్న ఆరోపణలు లేకపోలేదు. సంబంధిత శాఖల అధికారుల పర్యవేక్షణ కొరవడటంతోనే అక్రమ మట్టి మాఫియా జిల్లాలో రెచ్చిపోతోందన్న ఆరోపణలు ఉన్నాయి. ప్రభుత్వ ఆదాయానికి గండి కొట్టడంలో తెర వెనుక ప్రోత్సహిస్తున్నారనే ఆరోపణలు సంబంధిత శాఖల అధికారులు మూట కట్టుకొంటున్నారు. ఇప్పటికైనా సంబంధిత శాఖల అధికారులు స్పందించి ఏవైనా చర్యలు చేపడుతారో....?.లేదో....? వేచి చూడాల్సిందే....!

## ప్రధాని నరేంద్ర మోడీ మన్ కీ బాత్ కార్యక్రమాన్ని వీక్షించిన మండల బిజెపి నాయకులు

■ ఉత్సాహంగా విక్షించిన గ్రామీణ ప్రజలు

■ బిజెపి కొందుర్గు మండల అధ్యక్షులు చిట్టెం లక్ష్మీకాంతరెడ్డి

**క్రైమ్ మిర్రర్:కొందుర్గు:-**రంగారెడ్డి జిల్లా, కొందుర్గు మండలంలోని వివిధ గ్రామాలలో గౌరవ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ గారు నిర్వహించే మన్ కీ బాత్ 123వ ఎపిసోడ్ ను వీక్షించి నాయకులు, కార్యకర్తలు, ప్రజలు ప్రేరణ పొందారని బిజెపి కొందుర్గు మండల అధ్యక్షులు చిట్టెం లక్ష్మీకాంతరెడ్డి అన్నారు. ఈ సందర్భంగా మండలంలోని విశ్వనాథ్పూర్ 99వ బూత్ లో కార్యకర్తలతో కార్యక్రమాన్ని వీక్షించిన అనంతరం ఆయన మాట్లాడుతూ, దేశంలో జరుగుతున్న పరిణామాలు, పరిశోధనలు, నూతన ఆవిష్కరణలు, అభివృద్ధి కార్యక్రమాల గురించి మోడీ గారు పేర్కొన్న ఎన్నో అంశాలు ఎంతో స్ఫూర్తిదాయకమని అన్నారు. పహల్గాంలో మరణించిన భారత పౌరులకు శ్రద్ధాంజలి ఘటిస్తూ ప్రతి ఒక్కరు మొక్కలు నాటి పర్యావరణాన్ని పరిరక్షించాలని, అంతర్జాతీయ యోగా దినోత్సవ సందర్భంగా దేశ పౌరులందరూ యోగా ద్వారా ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని, యువత వృత్తి నైపుణ్యాలను పెంపొందించుకొని నూతన ఆవిష్కరణలను చేయాలని మోడీ పేర్కొన్నారని అన్నారు. ప్రతినెల చివరి ఆదివారం జరిగే ఈ కార్యక్రమాన్ని కార్యకర్తలు అందరూ క్రమం తప్పకుండా వీక్షించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు గుండేటి శివారెడ్డి, కొమరబండ శ్రీశైలం, మంగన్నగారి బలవంత్ రెడ్డి, బోయ అశోక్, చెక్కల చందు, పల్లెమోని గోపాల్, ఎర్ర రవి, కార్తీక్ యాదవ్, సత్యనారాయణ, వివిధ గ్రామాల బూత్ కమిటీ అధ్యక్షులు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు




# డ్రగ్స్ గంజాయి నిర్మూలనకు కృషి -డివైఎఫ్ఐ

■ పాల్గొన్న డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి మల్లం మహేష్




**చిట్యాల క్రైమ్ మిర్రర్:** డి వై ఎఫ్ ఐ చిట్యాల మండల కమిటీ సమావేశం స్థానిక మేకల లింగయ్య భవనంలో జరిగింది ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి మల్లం మహేష్ హాజరై మాట్లాడుతూ యువత డ్రగ్స్ గంజాయి ఆన్లైన్ బెట్టింగ్కు బానిసలుగా అవుతున్నారు 17 సంవత్సరాల నుండి 40 సంవత్సరాల లోపు యువకులు వీటికి బానిసలుగా మారి బంగారం లాంటి భవిష్యత్తును నాశనం చేసుకుంటున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు గ్రామాలలో అనేకమంది నిరుద్యోగులు ఉపాధి అవకాశాలు లేక ప్రభుత్వాల నుండి ప్రోత్సాహం లేక కుటుంబాలు గడవక వారి జీవితాలను దిన దిన గండం గా గడుపుతూ ఇలాంటి డ్రగ్స్ గంజాయి ఆన్లైన్ బెట్టింగులకు అలవాటు పడుతునారన్నారు ప్రభుత్వాలు పాలకులు మారుతున్నారు యువత పరిస్థితి మాత్రం రోజురోజుకు డ్రగ్స్ గంజాయి ఆన్లైన్ బెట్టింగ్ పెరిగిపోతుంది వాటి నివారణకు ప్రభుత్వం క్రీడలను ప్రోత్సాహం అందించాలి ఈ సమావేశానికి పంది నరేష్ అధ్యక్షత వహించారు డివైఎఫ్ఐ మండల కార్యదర్శి వడ్డగాని మహేష్ డివైఎఫ్ఐ మండల ఉపాధ్యక్షులు అవిశెట్టి కిరణ్ మండల సహాయక కార్యదర్శి కునూరు గణేష్ నాయకులు అవిశెట్టి మహేష్, భరత్, మనోజ్, వివేక్, మనోజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు

# మొబైల్ కు దూరంగా ఉంటే విద్యార్థులు లక్ష్యాలను సాధిస్తారు

■ అవోప రాష్ట్ర అధ్యక్షులు శంకర్ సూచన




**కూకట్ పల్లి, జూన్ 29 (క్రైమ్ మిర్రర్) :** అవసరానికి తగ్గట్లు మొబైల్ వాడాలని, మొబైల్స్ వాడకం తగ్గిస్తే విద్యార్థుల లక్ష్యాలను సాధిస్తున్నారని ఆర్యవైశ్య ఆఫీషల్స్ అండ్ ప్రొఫెషనల్స్ అసోసియేషన్ (అవోప) రాష్ట్ర అధ్యక్షులు మలిపెద్ది శంకర్ సూచించారు. పదవ తరగతి, ఇంటర్మీడియట్ 2024..25 కు గాను మేడ్చల్ జిల్లా కు చెందిన ఆర్యవైశ్య విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబరిచిన సుమారు 150 మంది విద్యార్థుల కు మేడ్చల్ జిల్లా అవోపా కమిటీ ఆధ్వర్యంలో ప్రతిభ పురస్కారాలను అభినందించారు. ఈ సందర్భంగా ఆదివారం కూకట్ పల్లి పి.ఏం.ఏం పాఠశాల ఆడిటోరియంలో నిర్వహించిన కార్యక్రమానికి అవోపా రాష్ట్ర అధ్యక్షులు ముఖ్య అతిథిగా హాజరై జిల్లా అధ్యక్షుడు పెంద్యాల నాగరాజు, ప్రధాన కార్యదర్శి సురేష్ కుమార్, కోశాధికారి సతీష్ ల చేతుల మీదుగా శంకర్ విద్యార్థుల కు పురస్కారాలు అందజేసి అభినందించారు. ఈ సందర్భంగా శంకర్ మాట్లాడుతూ తల్లిదండ్రులను గౌరవించడం విద్యార్థులు నేర్చుకోవాల్సిన ముఖ్యమైన విషయమన్నారు. నిత్యం విద్యార్థులు ఉదయం 5 గంటలకు బ్రహ్మ ముహూర్తంలో లేవడం అలవాటు చేసుకోవాలన్నారు. విద్యార్థుల అలవాట్లను తల్లిదండ్రులు ప్రతిక్షణం గమనించాలన్నారు. తప్పుదారిలో ప్రవర్తిస్తున్నారన్న అనుమానం కలిగితే వారిని సన్మార్గంలో పెట్టాల్సిన అవసరముందన్నారు. ప్రతి విద్యార్థి తనకు తాను అన్ని రంగాల్లో మొట్టమొదటి స్థానంలో ఉండాలని సంకల్పించుకొని ఆ సంకల్పాన్ని నెరవేర్చుకునే విధంగా వారి వారి ప్రవర్తనాలను మార్చుకోవలన్నారు. కార్యక్రమంలో ఆవోప రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు వందనపు శిల్ప ఆర్యవైశ్య సంఘం, రాష్ట్ర జిల్లా అవొప సభ్యులు కట్టా రవికుమార్, పార్థి ప్రకాష్ గుప్తా, ప్రవీణ్ కుమార్ గుప్తా ,రమేష్ కుమార్ గుప్తా, రఘువంశి, నవీన్, వినయ్ తో పాటుగా ఆర్యవైశ్య ప్రముఖులు వివిధ రంగాల పారిశ్రామికవేత్తలు వివిధ సంఘాల అధ్యక్ష కార్యదర్శులు జిల్లాలోని నియోజకవర్గాల యూనిట్ సభ్యులు, మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ఘనంగా రాహుల్ ప్రదీప్ దాసరి పుట్టినరోజు వేడుకలు

**శుభాకాంక్షలు తెలిపి, అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించిన సహపాత్రికేయులు**






**కూకట్ పల్లి,జూన్ 29 (క్రైమ్ మిర్రర్) :** పుట్టినరోజు అంటే వ్యక్తిగత వేడుక కానీ, ఆ వేడుకను సామాజిక సేవకు అంకితం చేయడంలోనే నిజమైన సంతృప్తి ఉందని సీనియర్ జర్నలిస్ట్ రాహుల్ ప్రదీప్ దాసరి, ఆయన టీం సభ్యులు మరోసారి చాటుకున్నారు. ఆదివారం తన జన్మదినోత్సవం సందర్భంగా ఆయన తిరుమల పుణ్యక్షేత్రంలో ఉండగా, కూకట్పల్లిలోని భాగ్యనగర్ కాలనీలో ఆయన కార్యాలయం వద్ద రాహుల్ అభిమానులు, 'టీం రాహుల్' సభ్యులు భారీ సేవా కార్యక్రమాలతో ఆయన ఆశయాలకు అండగా నిలిచారు. తల్లిదండ్రుల స్మారకార్థం సేవా యజ్ఞం దాసరి శ్రీనివాసరావు, మైనేని ప్రసన్నల జ్ఞాపకార్థం రాహుల్ ప్రదీప్ ఎంతోకాలంగా నిర్వహిస్తున్న సేవా యజ్ఞాన్ని ఆయన పుట్టినరోజున టీం రాహుల్ సభ్యులు కొనసాగించారు. రాహుల్ కార్యాలయం వద్ద కేక్ కట్ చేసి సంబురాలు జరుపుకున్నారు. అనంతరం సుమారు 800 మంది నిరుపేదలకు కడుపునిండా అన్నం పెట్టారు. ఆయన టీం సభ్యులు రాహుల్ పేరుమీద పేదల ఆకలి తీర్చడం చూపరులను ఆకట్టుకుంది. అనాథల మోహంలో ఆనందం ఇదే స్ఫూర్తితో టీం రాహుల్ సభ్యుడు అర్జున్, ఆర్.జె ఫౌండేషన్ ద్వారా అనాథ శరణాలయాల్లోని పిల్లలకు ప్రత్యేకంగా అన్నదానం నిర్వహించారు. పసి హృదయాలు ప్లకార్డుల రూపంలో తమ అభిమానాన్ని, కృతజ్ఞతను చాటుకున్న తీరు అక్కడున్న వారిని కదిలించింది. ఒక వ్యక్తి పుట్టినరోజు వేడుక, సామూహిక సేవా కార్యక్రమంగా మారడం, సమాజానికి స్ఫూర్తిదాయకమని స్థానికులు అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో టీం రాహుల్ ముఖ్య సభ్యులు ఎడ్ల రంజిత్, ఇప్ప.రాకేష్, బుల్లెట్ రవి, రవీందర్, మహేష్, మారుతి, అనిల్, శ్రీను, అర్జున్, హరి, సత్య, శంకరయ్య, మణి, శ్యాముందర్ పాల్గొన్నారు..